# భీమ్‌గల్‌ను దోచుకునే బకాసురుల చేతిలో పెట్టకండి

## భీమ్‌గల్‌ను కాపాడుకోవాల్సిన భాద్యత పట్టణ ప్రజలదే

## ఎన్నికలు వచ్చాయని శంకుస్థాపనల పేరుతొ మభ్యపెడుతున్నారు తస్మాత్ జాగ్రత్త

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి - కారు గుర్తుపై ఓటేయండి.

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి





భీమ్ గల్ బతుకమ్మ:మున్సిపల్ ఎన్నికల సమయం అదనుగా చూసుకొని భీమ్ గల్ ను దోచుకొనే బకాసురులు వస్తున్నారు తస్మాత్ జాగ్రత్త భీమ్ గల్ ను కాపాడుకోవాల్సిన భాద్యత పట్టణ ప్రజలదేనని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.
ఆదివారం
భీమ్‌గల్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం సందర్భంగా 9వ వార్డులలో నిర్వహించిన ఎన్నికల స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.
ఎన్నికలను అవకాశంగా తీసుకుని మోసపూరిత శక్తులు ప్రజల వద్దకు వస్తున్నాయని, ఒకసారి అవకాశం ఇస్తే పట్టణానికే కాదు ప్రజల ఇళ్లల్లో దోపిడీ జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాంటి శక్తులను నమ్మితే భీమ్‌గల్ మాత్రమే కాదు, ప్రజల భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడుతుందని ఎమ్మెల్యే భీమ్‌గల్ పట్టణ అప్రమత్తం చేశారు.
భీమ్ గల్ పై తనకు అపారమైన ప్రేమ ఉందని, ఈ పట్టణాన్ని ఒక సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దాలని కలలు కని వాటిని ఆచరణలో పెట్టానని తెలిపారు.
“నాకు భీమ్ గల్ అంటే ఎనలేని మక్కువ.
అలాంటి పట్టణాన్ని బకాసురుల చేతిలో పెట్టి ప్రజలు తప్పు చేయవద్దు” అని కోరారు.
గ్రామంగా ఉన్న భీమ్‌గల్‌ను మున్సిపాలిటీగా మార్చి సుమారు రూ.200 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దామన్నారు.ఈ అభివృద్ధి వల్లే భీమ్‌గల్‌లో భూముల మార్కెట్ విలువ గణనీయంగా పెరిగిందని తెలిపారు.
భీమ్‌గల్‌లో మిగిలిపోయిన పనుల కోసం తాను రూ.10 కోట్ల నిధులు మంజూరు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కక్షపూరితంగా ఆ పనులను రెండేళ్లుగా నిలిపివేసిందని ఆరోపించారు.
ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవస్థలం లింబాద్రి గుట్టకు వెళ్లే రోడ్డును 4 లైన్ల రోడ్డుగా, సెంట్రల్ లైటింగ్, డివైడర్‌తో పాటు గిరి ప్రదక్షిణ రోడ్డును అభివృద్ధి చేసిన ఘనత పూర్తిగా బీయర్ ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.
భీమ్‌గల్ ప్రజలకు స్థానికంగానే వైద్యం అందాలనే ఉద్దేశంతో రూ.40 కోట్లతో రూ. 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేసి 80% పనులు పూర్తి చేసినా, మిగిలిన పనులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆసుపత్రిని ప్రారంభించకపోవడం దురదృష్టకరమన్నారు.
అలాగే రూ. 6 కోట్లతో చేపట్టిన మార్కెట్ పనులు, భీమ్‌గల్ బస్ డిపోను కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలను 25 నెలలైనా ఒక్కటైనా అమలు చేయలేదని మండిపడ్డారు.
మహిళలకు నెలకు రూ.2500, అవ్వతాతలకు రూ.4000 పింఛన్ వంటి హామీలు అమలు చేయక ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.
ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే తీర్పు రావాలని, బీయర్ ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే ప్రజల హక్కుల కోసం ప్రభుత్వంపై పోరాడుతారని అన్నారు. బీజేపీకి ఓటు వేసి ఓటును వృథా చేసుకోవద్దని కోరారు.ప్రజలతో కలిసి ఉండే పార్టీ బీయర్ ఎస్ అని, సమస్య వస్తే వెంటనే ప్రజల పక్షాన నిలబడేది తమ పార్టీ అభ్యర్థులేనని తెలిపారు.
భీమ్‌గల్ భవిష్యత్తు కోసం కారు గుర్తుపై ఓటేసి బీయర్ ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# నిజామాబాద్‌ని అభివృద్ధి చేసింది ఒక్క బీఆర్ఎస్ మాత్రమే

## నిజామాబాద్ అర్బన్ మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల






నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :సీఎం రోడ్, బోధన్ రోడ్, గోశాల రోడ్, మైనార్టీ పాఠశాలలు కట్టించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, జిల్లాని అభివృద్ధి చేసింది ఒక్క బీఆర్ఎస్ మాత్రమేనని నిజామాబాద్ అర్బన్ మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల అన్నారు. జిల్లా కేంద్రంలోని పులాంగ్ వద్ద 46వ డివిజన్ అభ్యర్థి మహమ్మద్ నాయబ్ పాషా కార్నర్ మీటింగ్ నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.
ఆడబిడ్డలకు స్కూటీలు, కళ్యాణ లక్ష్మి రూ.1 లక్ష 116 తో పాటు తులం బంగారం ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, రూ.200 ఉన్న పెన్షన్ కేసీఆర్ రూ.2000 చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4000 ఇస్తానని చెప్పారన్నారు.
ఈ హామీలన్ని ఇస్తే కాంగ్రెస్ కి ఓటు వేయండి. లేదంటే కేసీఆర్ కు ఓటు వేయండని ఆయనన్నారు.
నగరాన్ని తెలంగాణ రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో ఉంచారని, హైదరాబాద్ తరహాలో మినీ ట్యాంక్ బండ్ నిర్మించారన్నారు.
ధన్ పాల్ సూర్యనారాయణ ఎమ్మెల్యేగా గెలిచి నిజామాబాద్ నగరానికి ఏమైనా చేశారా అని నిలదీశారు. 25 కిలోమీటర్ల వరకు సెంటర్ లైటింగ్, చెట్లు పెట్టడం జరిగిందని, ఇప్పుడు చెట్లకు నీళ్లు లేవు.. పోల్స్ కి బల్బులు లేవని ఎద్దేవా చేశారు. నగరంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, హైమద్ పుర మార్కెట్ ని నిర్మించడం జరిగిందని, కానీ కాంగ్రెస్, బిజెపి నాయకుల అసమర్థతతో అది ప్రారంభానికి నోచుకోలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. అర్బన్ ఎమ్మెల్యే మాత్రం గల్లి గల్లి లో దుకాణాలు ప్రారంభించుకుంటూ వ్యాపారం చేసుకుంటున్నాడని, నాకు ఎలాంటి వ్యాపారం లేదు అయినా కూడా 20,000 మందికి కళ్యాణ లక్ష్మి, శాదిముబారక్ చెక్కులతో పాటు నా సొంత ఖర్చుతో వధూవరులకు బట్టలు పెట్టడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో మాట్లాడి నగర అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.
నూతన కలెక్టరేట్, ఐటి హబ్, సమీకృత మార్కెట్లు, హైమద్ పుర మార్కెట్లు నిర్మిస్తే కనీసం వాటిని వాడుకోవడానికి కూడా చేతకాలేదని అన్నారు. అందుకే బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 46 వ డివిజన్ అభ్యర్థి మహమ్మద్ నాయబ్ పాషా, నవీద్ ఇక్బాల్, ప్రభాకర్ రెడ్డి, సత్యప్రకాష్, సుజిత్, జగత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# ‘వద్దు’ అని చెప్పకుండానే..



ప్రత్యామ్నాయం చూపండి: టీవీ చూడొద్దు అని ఆజ్ఞాపించేకంటే, ‘పద మనం కాసేపు బయట ఆడుకుందాం’ లేదా ‘ఈ బొమ్మ గీద్దాం రా’ అని వారిని మరో పనిలోకి మళ్లించండి.కారణం వివరించండి: కేవలం ‘వద్దు’ అనకుండా, అది ఎందుకు వద్దో చిన్న ఉదాహరణతో చెప్పండి. ‘ఇప్పుడు ఐస్‌క్రీం తింటే గొంతునొప్పి వస్తుంది, అప్పుడు మనం పార్క్‌కు వెళ్లలేం కదా’ అని చెప్పి చూడండి.ఎంపిక వారిదే అన్నట్టుగా: ‘నువ్వు ఇప్పుడు హోం వర్క్ చేస్తావా? లేక స్నానం చేశాక చేస్తావా?’ అని అడగండి. దీనివల్ల వారు స్వయంగా నిర్ణయం తీసుకున్నామన్న తృప్తితో పని పూర్తి చేస్తారు.ఏం చేయాలో చెప్పండి: సాధారణంగా మనం ‘పరుగెత్తకు’ అని చెబుతాం. దానికి బదులుగా ‘నెమ్మదిగా నడువు’ అని చెప్పి చూడండి. ‘అరవద్దు’ అనే బదులు ‘కాస్త మెల్లగా మాట్లాడు’ అని చెప్పడం వల్ల వారికి ఏం చేయాలో స్పష్టమైన సూచన అందుతుంది.వినే మనస్తత్వాన్ని పెంచండి: ఒక్కోసారి పిల్లలు మొండిగా వ్యవహరిస్తున్నప్పుడు వారి వెనుక ఏదైనా అసహనం లేదా అలసట ఉండొచ్చు. ‘నీకు ఏదైనా ఇబ్బందిగా ఉందా? ఎందుకు అలా చేస్తున్నావో చెబితే నేను నీకు సాయం చేస్తాను’ అని చెబుతూ వారి భావాలకు విలువ ఇవ్వండి. దీనివల్ల వారికి మీపై నమ్మకం పెరిగి, మీరు చెప్పినమాట వినడానికి ఇష్టపడతారు

# వెలుతురుతో మాయ చేయండి



ఇల్లు అంటే నాలుగు గోడల మధ్య ఉండే స్థలం మాత్రమే కాదు. అది మనసుకు ప్రశాంతతను ఇచ్చే ఒక గూడు. ఇంటిని అందంగా మార్చుకోవడానికి సోఫాలు, ఖరీదైన పెయింటింగులు మాత్రమే ఉంటే సరిపోదు. మనం ఎంచుకునే వెలుతురు, గదిలో పరిమళించే సువాసన ఆ ఇంటికి ప్రాణం పోస్తాయి.

**వార్మ్‌లైటింగ్:** పగలు సహజమైన సూర్యరశ్మి ఇంట్లో పడేలా చూసుకోవాలి. సాయంత్రం వేళల్లో తెల్లని కాంతి కంటే వార్మ్ వైట్ (గోల్డెన్ యెల్లో) లైట్లు వాడితే ఇల్లు విలాసవంతంగా, హాయిగా కనిపిస్తుంది.

**లేయర్డ్ లైటింగ్:** గది మూలల్లో ఉండే కార్నర్ ల్యాంప్స్, టేబుల్ ల్యాంప్స్ గదికి లోతును ఇస్తాయి. అద్దాల వెనుక లేదా షెల్ఫ్‌లలో వాడే ‘స్ట్రిప్ లైట్స్’ ఆధునిక లుక్ ఇస్తాయి.

**క్యాండిల్స్, ఫెయిరీ లైట్స్:** గ్లాస్ జార్లలో చిన్నచిన్న ఫెయిరీ లైట్లు పెట్టి మూలల్లో ఉంచితే రాత్రిపూట ఇల్లు మాయాలోకంలా మారుతుంది.

పరిమళాలలో ప్రశాంతత,మనం ఇంట్లోకి అడుగుపెట్టగానే వచ్చే సువాసన మన మూడ్‌ను సెట్ చేస్తుంది. అందుకే సువాసన అనేది అలంకరణ మాత్రమే కాదు, అదొక థెరపీ.

**ఎసెన్షియల్ ఆయిల్ డిఫ్యూజర్స్:** లావెండర్, జాస్మిన్ లేదా లెమన్‌గ్రాస్ వంటి ఆయిల్స్ వాడితే మనసుకు ఉల్లాసం కలుగుతుంది. ఇవి గదిలో ఉన్న బ్యాక్టీరియాను కూడా నిరోధిస్తాయి.

**సెంటెడ్ క్యాండిల్స్:** డిజైనర్ క్యాండిల్స్ వెలుగుతోపాటు మధురమైన సువాసనలు వెదజల్లుతాయి. డిన్నర్ టేబుల్ వద్ద వీటిని ఉంచితే ఆ అనుభూతే వేరు.

**నేచురల్ ఫ్లవర్స్:** ఖరీదైన స్ప్రేల కంటే తాజా పూలగుత్తిని వాజులో అమర్చడం వల్ల సహజమైన సువాసనతోపాటు కంటికి అందంగా ఉంటుంది.

